# సుబ్బారాయుడు షష్ఠి

యస్వీ జోగారావు

కవి గండభేరుండ శతకాది విరుద శేఖరులూ, గండభేరుండాది నానా గ్రంథకర్తలూ అయిన శ్రీశ్రీశ్రీ సుబ్బారాయుడుగారు సరిగ్గా సుబ్బారాయుడు షష్ఠినాడే ఈ భూలోకమున ఆంధ్రరాష్ట్ర మధ్యమమునం దవతరించినారు.

సుబ్బారాయుడు షష్ఠినాడు అవతరించడం వల్లనే ఆయనకా పేరు పెట్టబడినా, ఆయన పేరువల్ల ఆ పర్వదినం షష్ఠి ప్రతిష్ఠ చరితార్థమైనది.

ఆయన తల్లిదండ్రులకు లేక లేక కలిగిన సుపుత్రుడు. తండ్రి సుబ్రహ్మణ్యేశ్వరోపాసకుడు. తల్లికూడా సుబ్బారాయుడు నోములు నోచింది. అబ్బాయి సరిగా సుబ్బారాయుడు షష్ఠినాడే పుట్టడం విశేషం. అది ఆ స్వామి వరప్రసాదమనే వారి విశ్వాసం.

అసలు తానా స్వామి అవతారాన్నే ఆయన విశ్వాసం. కాకపోతే, ఈ భూలోకములో తాను పుట్టడానికి కనీసం ఏదో శాపమైనా కారణం అయి వుండాలని ఆయన అనుమానం.

ఆయన దృష్టిలో సు॥ రా॥ షష్ఠి అంటే మహా పర్వదినం. అసలు షష్ఠి అంటేనే ఆయన కలాంటిది. సామాన్యంగా అందరూ షష్ఠి అంత మంచితిథి కాదనుకొంటారుకాని ఆయనదగ్గర ఆ మాటంటే, అన్నవాళ్లి చెంప లేసుకోవాలి. లేకపోతే 'శివశివా! ఎంత మాట విన్నాను' అని ఆయనైనా వేసుకుంటారుగాని ఉత్తినే ఊరుకోరు.

సరిగా ఓ షష్ఠినాడే ఆయనకో కొడుకు పుట్టేడు! అయితే సు॥ రా॥ షష్ఠికి ఒక్క గంట తరవాయి వుండగా కొంప మునిగిపోయినట్టు ముందుగా పుట్టేడని వాడిమీద కోప్త విసుక్కున్నా రాయన.

ఆయన విద్వాన్ పరీక్షలో కృతార్థుడయినట్లు తెలిసింది కూడా ఒక షష్ఠినాడే!

ఆయన ఉద్యోగంలో ప్రవేశించడం మాత్రంపాపం పంచమినాడు పడిపోయింది. కానిషష్ఠిగడియలు ప్రవేశిస్తేగాని ఆయనపని ప్రారంభించివుండరు. కాకపోతే పంచాంగం కర్తలదృష్టి ఎలావున్నా ఆయనదృష్టిలో ఆనాడు పంచమి ఏష్యం అయిపోయి వుంటుంది!

ఆయనకామధ్య తాత్కాలికమైన ఒక చిన్న ప్రమోషనువచ్చింది; ఆనాడు సప్తమి. అయినా పోనీ షష్ఠికిమర్నాడే కదా అని మనస్సును సమాధాన పరుచుకున్నారు.

తనకు జ్వరంవచ్చినా షష్ఠినాడే రావాలి; పోతే షష్ఠినాడే పోవాలి—అని ఆయన ఆశయం.

అసలు తనజీవితంలో ప్రతిముఖ్యమైన సంఘటనకీ షష్ఠితో తప్పక ఏదో సంబంధం వుంటుందనీ, అందులోకీ తనపుట్టినరోజయిన సు॥ రా॥ షష్ఠినాడు ఏదోఒక ముఖ్యసంఘటన జరిగితీరుతుందనీ ఆయన విశ్వాసం. చిత్రమేమిటంటే అలాగే జరుగుతూ వచ్చాయి కొన్ని. అవన్నీ లోకానికంత చెప్పుకోదగిన సంఘటనలు కాకపోయినా ఆయన బతుక్కవే గొప్ప.

ఆయన జీవితకాలంలో ఒక సు॥ రా॥ షష్ఠినాడు వాళ్ళ పెద్దమ్మాయికి లేక లేక కవల పిల్లలు కలిగేరు!

మరో సు॥ రా॥ షష్ఠినాడు ఆయన పొడుం మానేసి సిగరెట్టు మొదలుపెట్టేరు!

ఆపై సు॥ రా॥ షష్ఠినాడే ఆయన మళ్ళా తనఅలవాటు పొడుంకి మార్చుకొన్నారు!

మరో సు॥ రా॥ షష్ఠినాడు ఏదో పొలం తగాయిదాలో ఆయనపై కోర్టులో దావా వేసి డిక్రీ పొందిన వెంకట్రాయుడిగారి వత్తుడు తారుమని చచ్చాడు!

ఇలాగ ఎన్నని! అవన్నీ కాకతాళీయాలంటే ఆయన ఒప్పుకోరు.

ఆయన ఒక సు॥ రా॥ షష్ఠినాడు 'గండభేరుండం' అనే ఒక పెద్ద కావ్యాన్ని వ్రాయడం ప్రారంభించారు. సరిగా పై సు॥ రా॥ షష్ఠినాటికల్లా పూర్తిచేశారు. ఆతర్వాత మరి పది సు॥ రా॥ షష్ఠులు గతించాయి. కాని పాపం ఆయన్నెవరూ కవిగా గుర్తించినట్లు లేదు.

ఆయన రోజూ తాను బడికిపోయేటప్పుడు పట్టుకునే చేతిసంచిమీద ఒకప్రక్క ఏదో 'బాలకుమారు......అంబాజీపేట' అని వున్నా రెండోప్రక్క 'గంధభేరుండకవి'... (సో అండు సో) అని పెద్ద అక్షరాలతో కరక్కాయ సిరాయితో వ్రాసుకున్నారు. అదికొంతమంది గుర్తించకపోలేదు. ఆయన్ను అడగకపోనూ లేదు. 'ఆమాట కర్థ మేమిటండీ సుబ్బారాయుడుగారూ?' అని ప్రశ్నిస్తూ వచ్చారు. ఒకసారి తనవెనకాతల ఒక యిద్దరు సుమారుగా పెదమనుషులే తన గురించే 'పూర్ క్రీచర్! ప్రాక్కాస్త లూజా' ఇలాగ ఏవో కొన్నిమాటలను అనుకోవడం విన్నారు సుబ్బారాయుడుగారు. ఆయనకామాటలు పూర్తిగా అర్థం కాకపోయినా తెలివైన ఘటం కాబట్టి అందులో ఏదో వెటకారపు మాటంవుందని పోల్చుకున్నారు. ఒక మంచిముహూర్తం చూసుకుని పేరు పిరాయించేశారు— 'కవి గండభేరుండ' అని. అది బిరుదులాగుకూడా వుంటుందని సంతృప్తిపడ్డారు. ఏ వేళా కాగితాల మీద సంతకాలు పెటవలసి వచ్చినప్పుడు బిరుదు పూర్వకంగా మరీ పెట్టేవారు. ఉండబట్టక ఒకసారి ఆబిరుదు అచ్చులోకెక్కించేశారు. లెటరు హెడ్సు కొట్టించారు. అయితే రక్షించి ఎవ్వరూ మీకాబిరుదెవరిచ్చారండీ అనిమాత్రం ప్రశ్నించలేదు. ఊరికినే ఈయనబిరుదు వినికిడివల్ల తెలిసినవారుమాత్రం కొంతమంది పెద్దలు 'ఎవళ్లో గాని ఇదేమిటి ఇలాంటిపేరు పెట్టేరీయనకు పాపం! కిట్టని వెధవలు!' అనుకున్నారు.

అసలాయన తన భార్యామణికి ఎవరైనా కాని వచ్చి 'ఈ యిల్లెవరిదండీ?' అని అడిగితే 'కవి గండభేరుండ...ఫలాని...' వారిదని చెప్పవలసిందిగా ఆర్డరు వేశారు. తన పిల్లలకీ అలాంటిదే హుకుం జారీచేశారు. అయితే పాపం ఆ హుకుం ప్రకారం ప్రవర్తించడం చేత బడిలో మిగతా పిల్లలీ పిల్లలను ఉడికించి కమ్మకట్టేవారు. ఆఖరికి 'గండ

ఆయన పుట్టిన రోజున దేవతలు అకాల జలవృష్టి కురిపించారు!

ఆ వేళే ఆ వూరిలోవున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం మరామత్తు ప్రారంభించారు!

ఆ వేళే వాళ్ల తాతగారు తాను వ్రాస్తున్న శతకోటి పూర్తి చేశారు!

వాళ్ళ అమ్మమ్మ లక్షవత్తుల వ్రతం చెయ్యడానికి సంకల్పించిందా వేళే!

ఆ వేళే సుబ్బారాయుడుగారికి వేలువిడిచిన మేనమామ ఒకాయన కాశీలో దివంగతుడైనాడు!

ఆ వేళే పాపాటా ఆయన మేనమామగారైన వెంకట్రాయుడుగారు ఏడాది క్రితం పాతేసుకున్న బెండితోడి పాదుంకాయ కాసింది!

ఆ వేళే పంచదార, చింతపండు వగైరా అనేక నిత్యావసరాల పదార్థాల ధర విపరీతముగా పెరిగిపోయింది!

ఇలాగు చెప్పుకుపోతే ఎన్నైనా వున్నాయి. ఆయన అవతార పర్వదినంనాడు జరిగిన ఘనమైన సంఘటనలు!



భేరుండ కవి' అనీకాదు, 'కవిగండభేరుండ' అనీకాదు పాపం సుబ్బారాయుడిగారి పేరు ఆఖీగా 'గండభేరుండంగారు' అయిపోయింది. వారి యింటినుండి బజారు ద్వారా సరాసరి బడిదాకా దారిపొడుగునా వున్న గోడలన్నీ గండభేరుండ బిరుదాంకితాలైపోయినై. ఆ పోరు మరి భరించలేక ఆయన మరోవూరికి బదిలీ చేయించుకున్నారు. ఆయన ఆవూరు విడిచిపోయిన రోజూ సు॥ రా॥ షష్ఠే! అలా కలిసొచ్చిందాయనకి.

అలా మరోవూరు లేచిపోయినా ఆ కవి యశస్సును వదులుకోదలుచుకోలేదాయన. అప్పుడే దశవ్యాప్తమైన కీర్తి రాకపోతే మానె, పోనీ స్థానికంగానైనా కొంత ప్రతిష్ఠ వుంటుంది గదా అని 'కవిరాయ' 'రాయకవి' అని ఇలాగు కవిశబ్దానికి తన పేరుతో అవినాభావ సంబంధం కలిపించేశారు. కాని పాపం ఎరిగినంతమట్టుకి ఆయన్నందరూ రాయుడుగారని మాత్రమే పిలిచేవారు. ఇదివరకు సుబ్బారాయుడుగారని పేరైనా పూర్తిగా పిలిచేవారు అందరూ. అలాగంటేనే ఆయనకు సంతృప్తి. ఇప్పుడా యోగం కూడా పోయింది. ఒకలాగయితే తన నామాక్షరం ఒక్కటీ కూడా ఎవ్వరూ ఉచ్చరించకపోయినా పట్టించుకోరాయన. అదేమిటంటే ఉత్తి పొడిమాటలుగా 'ఇది కవిగారియిల్లు, ఇది కవిగారి పుస్తకం, ఇది కవిగారి సంచీ, ఇది కవిగారి గేదె—కవిగారంటే అదుగో ఫలాని ఆయన' అని యిలాగు అందరూ అనుకుంటే చాలు. కాని ఒక్కడూ అలాగనడేం కర్మ!

సరే మరోనాలుగు కావ్యాలు వ్రాసి పడేసి చూద్దాం...దీని అంతేమిటో కనుక్కోవాలి అని పట్టుబట్టేరు రాయుడుగారు. సంకల్పం కలిగిన వెంటనే ఆరంభం చెయ్యక సు॥ రా॥ షష్ఠికోసం ఆరునెలు ఓపికపట్టి ఆగేరు. వచ్చింది సు॥ రా॥ షష్ఠి. ఓ ఆవేళే వరసగా ఒక పద్యకావ్యానికి, ఒక గద్యకావ్యానికి, ఒక చంపువుకు, ఒక శతకానికి,ఒక ఉదాహరణంకి ప్రారంభోత్సవం చేశారు. మొదట శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ఓ దండకం చెప్పి మరి ప్రారంభించారు. కందము రాయలేనివాడు కవి కాడన్నారు పెద్దలని 'సుబ్బారాయా!' అన్న మకుటంతో వందకందా లేకరువు పెట్టేరు. అన్ని కావ్యాలూ ఏక్ దమ్ ఏడాదిలోగా మళ్ళా సు॥ రా॥ షష్ఠి నాటికి పూర్తి చేసేశారు. సుబ్రహ్మణ్యేశ్వర భక్తుడైన ఒక శ్రేష్ఠిగారి నాశ్రయించి అందులో రెండు కావ్యాలు అంటే స్వామిపై చెప్పిన సుబ్బరాయ శతకం సుబ్బరాయోదాహరణం దండకంతో సహా అచ్చు వేయించేశారు. దేశంలో వున్న పెద్దలు నలుగురికీ ప్రతులు పంపించారు. ఎవరూ అందినట్లు జవాబులైనా రాయలేదు. ఒక్క పండితుడు మాత్రం ఆ కావ్యాల్లోని చిత్రకవిత్వపు సర్కసు చూచి 'పాపం మీరు చాలా శ్రమపడి వుంటారు' అని సానుభూతి తెల్పేడు. పత్రికకు 'సమీక్షార్థం' పంపిస్తే తన పుస్తకంపై ఒక అభిప్రాయం అచ్చంటూ అవుతుందికదా, అచ్చులో అభిప్రాయం తెలిపేటప్పుడు ఆ సమీక్షకుడు కొంత మొగమోట పడక పోతాడా అని ఒక పత్రికకు పంపించారు. ఆ సమీక్ష ఎవడో ఒక నవయువకవి చేసినట్టుంది— 'చక్కగా ఒక పూర్వసువాసిని స్వయంగా పూనుకుని సొంతానికి పెట్టుకున్న పాత చింతకాయపచ్చడిలాగ బాగానే వుంది. చింతకాయ పచ్చడయినా మరీబాగా పాతది కావడంవల్ల ఆధునికయుగంలో నివసించే అతి ప్రాచీన కవితా ప్రక్రియాపరాయణులైన పెద్దలకు అప్పుడప్పుడు పథ్యంగా పనికి వస్తుంది. ఫరవాలేదు.'

పాపం రాయుడుగారు మూర్ఛపడటం జీవితంలో ఇదే మొదటిసారి!

ఆ దెబ్బతో ఆయన చాలా మారిపోయారు. ఆయన యిప్పుడు మరి ప్రాచీన కవి కారు. నూటికి నూరుపాళ్ళ అచ్చపు ఆధునిక కవి. అందులోనూ వరుసగా అవతారాలు పిరాయిస్తూ వచ్చారు. మొదట్లో కొన్నాళ్ళు భావకవి. మరికొన్నాళ్లు అభ్యుదయకవి. ఆ తిరువాత అతివాసవిక కవి. ఆ మీదట అసలాయనకే కాని పరిస్థితి తటస్థించింద. కవి వాలకం పూర్తిగా విప్పేశారు. ఈసారి విమర్శకుడి వాలకం వేశారు. అలాగయితే కాని ఇక ఈ ఆంధ్రలోకం కవిలోకం రోగం కుదరదనుకున్నారు. తనలోని కవికి బాగా జోలపాడి విమర్శకుడికి మేలుకొలుపులు పలికేరు. వాడు లేచాడు. లేచిన వాడు మంచి పగడగానే లేచాడు కొంత హడావుడి కూడా చేశాడు. కలం ఝళిపించి ముందు పెద్ద పెద్ద వాళ్ళని పట్టుకుని ఏకిపారేశాడు. అలా చేస్తే కనీసం అప్రతిష్ఠ అయినా వేగిరంగా విశేషంగా వస్తుందని ఆయన ఆశయం కాబోలు! వెంటనే ఫలించిందాయన ఆశయం! అప్పుడే దేశంలో అక్కడక్కడ ఆనోటా ఆనోటా ఈయన్ని బాగానే ఆడిపోసుకోవడం జరిగింది. ఎలాగితేనేం రాయుడుగారి పేరు ఊరిపొలిమేర ధాటింది! బస్ పోనీ ఇదీ బాగానే వుందనుకొన్నారు రాయుడుగారు.

అయితే ఒకనాడు ఆయనకో ఉత్తరం వచ్చింది. అందులో—'ఏయ్ సుబ్బారాయుడూ! నువ్వుగాని మళ్లా అలాంటి అల్లాటప్పా విమర్శలు వ్రాశావా నిన్ను నిలువునా పాతేసాం. జాగ్రత్త!' అని వుంది. 'అరి పిడుగా! ఎవడివిరా నువ్వు సుబ్బారాయుడంత వాడిని పాతేస్తాననగలిగావు!' అని ఆయన ఉత్తరంకింద చూసుసు-సంతకం 'గండభేరుండగండ ఆకాశరామన్న' అని వుంది! 'వీడెవడో గండభేరుండ... అంటూ మళ్ళా మన పాతగాథలు తవ్వుతున్నాడు! అసాధ్యుడు లాగున్నాడు. మన

# ★ సుబ్బారాయుడు షష్టి ★

భవిష్యంతీని భరతం పట్టేటట్టున్నాడు' అని రాయుడుగారు బెంగపడ్డారు. ఇంతకీ కొంప దీసి ఇవాళ షష్టి కాదుగదా అని చూసుకున్నారు. కాదు పసేమిరా ఆ వేళ షష్టి కాదు—అష్టమి. కాని పోస్టుముద్ర చూసుకున్నారు. ఈ షష్టావకపు టుత్తరం పోస్టవడం మాత్రం షష్టినాడే! మళ్ళా కాస్సేపు అతనిలో కవి మేలుకున్నాడు. 'సెంటిమెంటు'కి తగిలింది తథాకా! ఎందుకేనా మంచిదని ఆనాటితో తన విమర్శకత్వం ఉపసంహరించుకున్నారు.

అయితే రాయుడుగారు ఊత్తినే ఊరుకునే ఘటమా మరి! గండంగండడు! సు॥ రా॥ షష్టినాడు పుట్టడం మరి ఊరికే పోతుందా!

ఈసారి మరో సరికొత్త అవతారం ఎత్తేరు. అచ్చిరాలేదని మరి సాహిత్య వ్యాసంగం వదిలేశారు. ఆట్టే నలుగురూ తొక్కని బాటలో తనకంత పోటీ వుండదనుకున్నారో, సొంతబడాయి కొంతకొట్టుకుని నూత్నంలో మోతం అన్నట్లు వేగంగా విశేషంగా ప్రతిష్ఠ సంపాదించుకోవచ్చుననుకున్నారో యేమోగాని భాషాశాస్త్ర వ్యాసంగం ప్రారంభించారు. అందుకు కొంత కృషికూడా చేశారట పాపం! ఈయన భాషాశాస్త్ర కృషి చేస్తున్నటు ప్రభుత్వం వారిదాకా ప్రాకిందట ఈయన ప్రతిష్ఠ! దాని ఫలితం ఊరికే నే పోతుందా అని సమయంకోసం ఎదురు చూస్తున్నారు రాయుడుగారు.

సమయం వచ్చింది. ప్రభుత్వం ఆ మధ్య 'సాహిత్య అకాడమీ' నొకటి నెలకొల్పింది అందులో ఉప్పూ పత్రీలేని లాకాయలూకాయగాళ్ళనికూడా మొనగాళ్ళుగా వేసుకుందిట. ఈయన్నూ వేసుకుంది! ఈయన భాషాశాస్త్రి అనే ప్రత్యేకమైన చూపుతో కార్యనిర్వాహక సంఘ సభ్యుడిగాకూడా చేసిందిట! (ఎవరనో బాగా పసేడు) ఇంకేం యావదాంధ్రదేశంలోనూ భాషాసాహిత్య విషయాల్లో తానొక పెద్ద 'అథారటీ' నన్న ధీమా కలిగిందాయనకు. తన జన్మ తరించిపోయిందనుకున్నారు.

అయితే తనకింకొక్కటే తరవాయి అనుకున్నారు—ఆయనకు షష్టి పూర్తి దగ్గర పడుతోంది. అసలు తాను కవి! గండభేరుండాది బహుగ్రంథకర్త! (ప్రకృత సందర్భం కోసం తనమాజీ కవిహోదా మళ్ళా తెచ్చిపెట్టుకోవాలనుకున్నారు.) భాషాశాస్త్రి! సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ మెంబరు! కవిత్వం చెప్పడం దగరనుంచి భాషాశాస్త్ర పరిశోధనదాకా ఏదిపడితే అది చేసిన, చేయుచున్న, చేయగల సమర్థుడు! తాను పుట్టింది షష్టినాడు! సుబ్బారాయుడు పుట్టినాడు! అవశ్యం తనషష్టిపూర్తి సన్మానం జరిగితీరవలసిందే అనే నిశ్చయానికి వచ్చేశారాయన. అందుకే ఆ మధ్య కలరా తగిలినా గండంతప్పి తానింకా బతికి వున్నానని ఆయన నమ్మకం. అందులోకీ అందరిలాగా కాకుండా తన షష్టిపూర్తి సు॥ రా॥ షష్టినాడు పడుతుంది. అదొక గొప్ప అనన్యసామాన్యమైన అదృష్ట విశేషం! మరి స్వామి తనకి షష్టిపూర్తిచేయించకుండా ఊత్తినే ఊరుకుంటాడా? ఎందుకూరుకుంటాడూ! తన పేరింటి వాడిని, తనపై కావ్యాలు చెప్పిన వాడిని, వరప్రసాదుడిని, అసలు తన అంశావతారాన్ని ఆ మాత్రం కటాక్షించడూ! తథాస్తు!

షష్టిపూర్తి అంతకంతకీ దగ్గరపడిపోతోంది—కాని దాని గురించి ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. అసలప్పటికి తన గురించి లోకమేమనుకుంటోందో తెలుసుకోవాలని అతనికో కుతూహలం కలిగింది. ఆ కుతూహలం అతి చిత్రమైనది!

ఒకనాడు సకలాంధ్ర దిన వారపత్రికల లోనూ—"గండభేరుండాది బహుగ్రంథకర్తలు, కవిగండభేరుండేత్యాది నానా బిరుద విరాజమాన యశస్సాంద్రులు, భాషాశాస్త్ర పరిశోధకాగ్రేసరులు, ఉపతి సాహిత్య అకాడమీ కార్యనిర్వాహక సంఘ సభ్యులు అయిన శ్రీ శ్రీ శ్రీ సుబ్బారాయుడుగారు హఠాత్తుగా అదరోంపులో హృద్రోగంవల్ల పాపం ఏభైతొమ్మిదేళ్లు నిండిన వయస్సులో పరమదించారు. వారి ఆత్మకు శాంతి చేకూరుగాక!' అని ఒక ప్రకటన పడింది.

పాపం అని ఆ ప్రకటన చూసినవాళ్ళు అన్నారు కాని మరొకరామాట అనరే పాపాన పోలేదు. ఎవరేనా పాపం ఏభైతొమ్మిది నిండేయట. షష్టిపూర్తయినా కాకుండా పోయినాడని అయినా అనలేదు. ఏ ఒక్క కవిగాని, విమర్శకుడుకాని, భాషాశాస్త్రికాని, కనీసం సాహిత్య అకాడమీ సాధారణ సభ్యుడుకానీ తమ కాతా పత్రికలలోనైనా ఇతని గురించి పల్లెత్తుమాట అనలేదు. అందరూ పాపం ఆయన 'ఆత్మకు శాంతి చేకూరుగాక' అని వూరుకున్నట్లున్నారు. కాని అంతటితో రాయుడిగారి ఆత్మకు శాంతి చేకూరుతుందా మరి! ఆయన మళ్ళా 'పాలసీ' పిరాయించారు! వెంటనే! ఎవళ్ళో కిట్టని వెధవలు తనకు షష్టిపూర్తి జరగబోతోందని తెలిసి ఉడుకుబోతు తనంకొద్దీ తాను చనిపోయినట్లు వింతగా ప్రకటించారనీ, తానింకా నిక్షేపంగా బతికే వున్నాననీ ప్రకటన చేయించారు.

ఆయనను పాపం సమయానికొక మిత్రుడాదుకొన్నాడు. అతని దయవల్ల సన్మాన ప్రయత్నాలు కొస్త జరుగుతున్నట్లున్నాయి. సు॥ రా॥ షష్టి సమీపిస్తోంది. రోజులు దగిర పడుతున్నాయి. రాయుడు గారికి ఉబలాటం అంతకంత ఎక్కువవుతోంది. తనకు

(53-వ పేజీ చూడండి)


## తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయక మానకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, ప్రాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 8 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో వుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివర కటికంచే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజీ ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W

P. O. Box No. 587, Calcutta

# సుబ్బారాయుడు షష్ఠి

## (13-వ పేజీ తరువాయి)

సు॥ పూ॥ సన్మానం జరగబోతున్నట్లు సన్మానసంఘ కార్యదర్శి అయిన ఆ మిత్రుడి ద్వారా సకలాంధ్ర దిన వారపత్రికల్లోనూ ఘనంగా ఒక ప్రకటన చేయించారు. ఓ తచ్చిపడ్డాయి పుష్పలుకొలది శుభాకాంక్షలు మాత్రం ఆ మిత్రుడి మిత్రుల దగ్గర నుంచి. అందులో సుబ్బరాజు నామధేయ ఓక బాలకవి మన రాయుడుగారిమీద చెప్పిన పంచరత్నాలు గూడా వున్నాయి. రాయుడుగారు ఒక్కటి తక్కువ అని విచారించినా ఫరవాలేదు పద్యాలు మాత్రం పకడ్బంద్ గా వున్నాయనీ సంతృప్తి పడ్డారు. అసలవి ఏవో ప్రాచీన కావ్యాలోని ఆశ్వాసాంత పద్యాల ముక్కల్లా వున్నాయి మకుటాలు మారిపోయినాయి గానీ.

ఉత్తర ప్రత్రాలు ఎప్పటికప్పుడు రాయుడు గారికి చూపుతున్నాడు మిత్రుడు. సన్మానపు చందాల వసూలుకు మాత్రం ఆయనొక్కడే స్వయంగా బయలుదేరుతున్నాడు. రాయుడు ఊళ్లో తన కౌలుదార్లు, తనఖాదార్లు, సుబ్రహ్మణ్యేశ్వర భక్తులూ, పేంగ మాటస్తులూ అయిన వర్తకులూ, ప్లీడర్లూ వగైరాల దగ్గరకు బయలుదేరేరు.

ఉత్తనే డబ్బివ్వడానికంత మనస్కరించని వాళ్లకు తమ పుస్తకాలంటగడుతూ వచ్చారు. ఏదో ఆ బాపతూ ఈ బాపతూ అన్నీ బాపతులూక అయిదువందలుదాకా పోగైంది. ఓ కచ్చేరికి సరిపోతాయన్నాడు కార్యదర్శి. పోనీ అదే పదివేలు తన సన్మానం చేతి దమురు భాగోతం కాకుండా వుంటే అని సమాధానపడ్డారు రాయుడు గారు.

ఎట్టకేలకు వచ్చింది సు॥ రా॥ షష్ఠి! శ్రీ శ్రీ శ్రీ సుబ్బారాయుడుగారి షష్ఠి పూర్తిదినం! రాయుడుగారు పెందరాళే తలంటు పోసుకుని, మంచి ఖరీదైన జరీ అంచుల పంచె, కండువా లాల్చీ ధరించి, తలకీ మీసాలకీ కాస్త నల్లరంగు పూసుకుని, వాసననూనె సెంటు వగైరాలు రాసుకుని పెళ్లికొడుకులా ముస్తాబై, కాఫీ టిఫినూ సేవించి తందనుగా అరున్నరకల్లా వీధి వసారాలో, వాలు కుర్చీలో రోడ్డుకభిముఖంగా
అయిదువందలూ పట్టుకుని ఎక్కడికో
పుడాయించేలాదని మాత్రం వరిన్నరకు
తెలిసింది!
కూచున్నారు. బాజాభజంత్రీలకోసం ఎదురు చూస్తున్నారు.

పాపం ఆయన ఆలస్యం ఏమీ లేదు.

ఏడైంది. ఏడున్నర! ఎనిమిదైంది. ఎనిమిదిన్నర!

తొమ్మిది!...పదైంది!...

ఎవరూ తనకోసం రాలేదు.

వచ్చేజాడ కూడా లేదు.

ఎట్టకేలకు చావు కబురు చల్లగా వచ్చి
వట్లు ఆ సన్మాన సంఘపు కార్యదర్శి ఆ

ఎంతఘోరం! ఎంతఘోరం!

ఆయన జాతకంలో సన్మానయోగం ఎంత వేగం విచ్ఛిన్నమైపోయింది పాపం!

లేచిన మనిషి కుర్చీలో కుప్పలా కూలపడ్డారు.

అపూట ఆయన ఎంగిలిపడలేదు. పచ్చి మంచినీళ్లు ముట్టలేదు. (ఇంకెందుకు నీళ్ళు ఒళ్ళంతా నీరు గారిపోతే). పాపం సాయంకాలం అరున్నరకి గాని తేరుకోలేదాయన. అమధ్యలో ఎవరో చందాదారుల్లాగున్నారు పరామర్శ చేసి వెళ్లారు కాని ఆయనకు మనస్సు మనస్సులో లేదు.

'ఏమి స్వామీ సుబ్రహ్మణ్యేశ్వరా! నా బతుకిలా నవ్వులపాలు చేశావు? నీ షష్ఠినాడల్లా నా జీవితంలో ఏదో విశేషం జరుగుతూ వచ్చావు. అందులోకీ ఇదివటి సామాన్యపు షష్ఠి కాదాయె. నీకూ నాకూ కలిసొచ్చిన షష్ఠి! నాషష్ఠి పూర్తిషష్ఠి! ఇవాళేమిటి ఇలా తప్పక జరగవలసిన దానిని హఠాత్తుగా జరగకుండా చేశావు' అని పాపం ఏమేమో మొర పెట్టుకుంటున్నారు రాయుడు గారు ఆత్మగతంగా.

చీకటి పడిపోతోంది కాని ఇంకా ఏదో జరిగితీరాలి ఇవాళ - ఉత్తినేపోదు సుబ్బారాయుడు షష్ఠీ అని అనుకుంటూనే అలాగ కూచున్నారు. ఆయన ఇంకా ఆసాగోరివ వాలుకుర్చీ మీంచి లేవనే లేదు. ఆరాత్రంతా అల్లాగే వున్నారు. ఆ మన్నాడు ఉదయం దాకా అలాగే వున్నారు. మరి లేవ లేదు. అప్పుడెవరో పూనుకుని దింపేశారు...


పాపం శాపం తీరిపోయి వుంటుంది నేటితో!

కాదు అవతారం చాలించేసి వుంటారు సుబ్బారాయుడు గారు!

పోనీ ఆ పోయిందేదో షష్ఠిపూర్తి అయిపోయాకేపోయారు అదీ సు॥రా॥ షష్ఠినాడే!


* * * *

అయ్యో సుబ్బారాయుడు గారూ! ఎంత పని జరిగిపోయిందండీ! మీతోటివాళ్ళు మీకంటే ముందుగానే షష్ఠిపూర్తయిపోయి సన్మానం కాకుండా, కాలేదని అఘోరిస్తూ


Stanes

స్టేన్స్ శుద్ధమైన కాఫీ




స్టేన్స్ ఎరుపు లేబిలు కాఫీ మీకు గాలి చొరని డబ్బాలలో తాజాగా లభిస్తుంది. అది 3 తు. 7 తు. 14 తు॥ 20 తు.ల డబ్బాలలో దొరకును.

దీ యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్.

కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

మహబూబ్ నగర్ ఏజంట్లు: మెసర్స్ ఎస్. ముత్యాలు&సన్సు, జనరలు మర్చెంట్సు మహబూబ్ నగర్: డిస్ట్రిబ్యూటర్సు: పశ్చిమగోదావరి. మెసర్సు: శ్రీపాద నరసింహం బ్రదర్సు, జనరల్ మర్చంట్సు పాలకొల్లు & ఏలూరు.

## సుబ్బారాయుడుపష్టి

వున్న వాళ్లు-ఆయా తీరని కోరికలు రకరకాల వింత వింత వికారపు వాలకాల లెత్తిగా వెర్రి తలలు వేయగా ఎంతమంది నికృష్టులు నిత్యే షంగా బతికున్నారుగారు! మీరేనా భూదేవికి భారమైపోయినారు! అసలింకా మీ రెన్ని కావ్యాలు వ్రాయవలసి వుందో పాపం!

కటకటా ఎంత పని చేశారండీ! పత్రికలో ఓ చిన్న ప్రకటనైనా చేసుకోకుండా హఠాత్తుగా అద్దె కొంపలో అవతారం చాలించేశారా!

విచారించకండి-ఈభూలోకంలో మీకీర్తి చిరస్థాయిగా వుండే ఏర్పాటొకటి చేయిస్తాను—ఎవడో ఒక బాలకవితోనైనా చెప్పి మీ మీద ఒక 'ఎలిజీ' వ్రాయించి మీకే అంకిత మిప్పిస్తాను. అందులో మీరు కవి అనే సంగతీ, మీగండభేరుండాది బిరుద గ్రంథాల సంగతీ అన్నీ వివరంగా వ్రాయిస్తాను లెండి!

అక్కడైనా మీ ఆత్మకు శాంతి చేకూరుగాక! ★


## కళ్లికోట కాలేజి లాటరీ

టిక్కెట్టు 1కి 1-15 న॥పై. బోనసైజితో

ఫస్టు ప్రయిజు రు. 55,000

కలుపు: 22-2-59 ; ముగింపు: 21-1-59

కలుపుకు స్వయముగా వెళ్ళుచున్నాను

నేడే మీ టిక్కెట్లకు M. O. పంపండి.

భోగవరపు సోమేశ్వరరావు, కాకినాడ.


## ఆదర్శమహిళ


(41-వ పేజీ తరువాయి)

బోధించే ఆల్‌జీబ్రా, గణితం మొదలైనవన్నీ ఈ గ్రంథంమీద ఆధారపడినవే. లీలావతి చనిపోయి చాలా కాలమైంది, కాని ఆమె ఇప్పటికి కూడా 'అమర లీలావతి.' ఆమెమూలాన భాస్కరాచార్య కూడా అమరజీవి.

చూచారా! లీలావతి పట్టుదల, కార్యదీక్ష! ప్రతివారికీ అటువంటి పట్టుదల, కార్యదీక్ష వుంటే జీవితంలో సాధించలేనిదంటూ వుండదు. ఏ చదువులు చదవాలన్నా, వృద్ధిలోకి రావాలన్నా, జీవితానికి ఒక విశిష్టత చేకూర్చుకోవాలన్న పట్టుదల ముఖ్యం. లీలావతి చరిత్ర మీ కాదర్శం కాగలదనే వుద్దేశ్యంతో మీకు ఈ కథ చెప్పా. మీరందరూ పెద్ద పెద్ద చదువులు చదివి దేశాన్ని, తద్వారా ప్రపంచాన్నే వుద్ధరిస్తారనే ఆశిస్తూ మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నా" అంటూ తాతయ్య కథ ముగించడం మేమంతా ఒక్కసారి చప్పట్లు కొట్టటం ఒకేసారి జరిగినై. ★


## నేడున్ను ప్రతిరోజూను నాకు డూమెక్స్ కావాలి

ఇంతకుముందు ఒక్కమాటు స్నానం అంటే చికాకు. ఇప్పుడు చిరునవ్వులు. పరమానందమూను. దాని కిటుకేమిటి? నిజంగా మనోహరమైన లేత గులాబీ డూమెక్స్ బేబి సోప్‌తో స్నానమే! ఇది అతి మృదువైన లేత చర్మమునకైననూ శమనకరంగా వుంటుంది. డూమెక్స్ బేబి సోప్ పసికన్నులకు సౌమ్యమైనది మరియు అన్నివిధములా మంచిది




డూమెక్స్
బేబి
సోప్

బిడ్డల చర్మమునకు శ్రేష్ఠమైనది



డూమెక్స్ ప్రైవేట్ లిమిటెడ్.
నేపెర్ హౌస్, బెల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.